# ఓరి దేవుడా!

★

రచన :

* శ్రీ విల్లూరి వెంకటరమణమూర్తి. *

ఆరోజే అందరికీ జీతాలందేరాజు. అప్పుల వాళ్ళు ఇంటికి వచ్చేరోజు. రామారావుకి సంతోషకరమైన రోజు. సరదాగా వుండేరోజు ఎప్పటిలా కాకుండా ఉదయం ఎనిమిది గంటలకే తయారై భార్యామణిగారిచ్చిన టిఫిన్ బాక్సు కాకుండా విషెస్ కూడా అందుకొని సైకిల్ లేకపోవడం మూలాన నడిచే బయలు దేరాడు. ఈ ఉద్యోగంలో చేరినప్పటి నుండీ నడచి వెళ్ళడం అలవాటు రామారావుకి. ఈవేళ్టితో ఆబాధ తప్పుతుంది లే అనుకున్నాడు మనసులో. ఎందుకంటే సైకిల్ కొనబోతున్నాడు కదా మరి!

సైకిల్ షాప్‌కువెళ్ళి అట్లాస్ సైకిల్ ఎంత రేట్లో వుందో చెప్తారా! అని అడిగాడు రామారావు. ఆ! రండి! కూర్చోండి అని కుర్చీ చూపించాడు షాపాయన. రామారావు కుర్చీలో కూర్చొని వచ్చిపోయే వాళ్ళను చూస్తున్నాడు బిగింపు చార్జీలతో సహా మూడువందల తొంభై రూపాయలండీ ఇప్పుడు ఆర్డరు ఇస్తే పార్టులన్నీ బిగించి సాయంత్రానికి ఇస్తామండి! అన్నాడు షాపాయన.

అలాగే చేయండి! ఇదిగో డబ్బులు లెక్క పెట్టండి. సాయంత్రం వచ్చి సైకిల్ తీసుకొని వెళతాను. అంటూ ఆఫీసుకు బయలు దేరాడు రామారావు. ఆరోజు ఆఫీసులో వాళ్ళంతా చాలా హడావుడిగా వున్నారు. జీతాలొచ్చే రోజుకదా మరీ! ఆరోజు రామారావు జీతం తీసుకొని పని వేగంగా ముగించుకొని ఆఫీసు నుండి బయటపడి కాస్త గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు. రోజూ కాలినడకన ఆఫీసుకు నడవాలంటే కాళ్ళనొప్పులు, నొప్పులు తగ్గటానికి మాత్రలు, దానికి తోడు కాళ్ళు నొక్కమని భార్యను ఇబ్బంది పెట్టడం, పోనీ రిక్షామీద వెళ్లాలంటే కనీసము ఒక ప్రక్క వెళ్ళటానికే రూపాయకు తక్కువ రానంటారు. ఇలాంటి చిక్కులన్నీ వుండటం వల్ల టైపిస్ట్ ఉద్యోగంలో చేరిన నాటి నుండీ మిగిల్చిన నాలుగువందల రూపాయలతో ఒక సైకిలు కొందామని నిర్ణయించి, సైకిల్‌కు ఆర్డరిచ్చాడు.

సైకిల్ షాప్‌కు వెళ్ళి తన సైకిలును ఒకసారి చూచుకొని తనే మురిసి పోయాడు రామారావు. తన జేబునుండి రెండు పాయలు తీసి అక్కడ పని చేస్తున్న కుర్రవాళ్ళకు యిచ్చి సైకిలుతీసుకొని నడిపిస్తూ నడిచాడు రామారావు.

రామారావుకు ఆకలిగా వున్నట్టయింది. పాపం! మద్యాహ్నం భోజనమా? పాడా? కాకపోయినా క్రొత్తనెల మొదటి రోజు కదా మరి! సైకిల్ బయటపెట్టి లాక్ చేసి హోటల్

---

పుష్ప యెలా వుందోనని ప్రక్కకి చూశాను. ఆవిడ అటువైపు తిరిగి కళ్ళు వత్తుకుంటుంది.

సెంట్రల్లో రైలు ఆగింది. "వస్తానండీ!" అంటూ లేచాను.

"ఏరాబాబూ! వస్తాను పుష్పాజీ! వస్తాను" అన్నాను ఆమెవైపు తిరిగి ఆమె నావైపు తిరిగి చూచింది కళ్ళు చింత నిప్పుల్లా వున్నాయి.

విశ్వం "ఏమిటలావున్నాయి కళ్ళు?" అన్నాడు.

"విండో ప్రక్కన కూర్చోవడాన బొగ్గురవ్వలు కంటులో పడ్డాయి" అంటూ కళ్ళుతుడుచుకుంది.

"వస్తానండీ!" అంటూ గబగబా ప్లాట్‌ఫారం మీదకు దిగాను.

లోనికి ప్రవేశించాడు రామారావు. సర్వర్స్ ఎవరూ రాకపోడంతో గతం ఆలోచించ సాగేడు రామారావు. రామారావు బి.ఏ. తో పాటు టైప్ కూడా పాసై యమ్. ఏ. చదువుదా మనుకున్నాడు. కాని తన తండ్రి చనిపోవడం, తన తండ్రికి తనొక్కడే కొడుకవడం, అందులోనూ ఆస్తికూడా ఎక్కువ లేకపోవడంతో చదువుకు స్వస్తి చెప్పి, మేనేజరు ఉద్యోగం చేద్దామనుకున్న రామారావుకు వాళ్ళ నాన్నగారి స్నేహితుడి రికమండేషన్‌తో షుగర్ ఫాక్టరీలో మేనేజరు దగ్గర టైపిస్టు ఉద్యోగం దొరికింది. తరువాత రామారావు తల్లి, రామారావుకు వివాహం రాధతో చేయడం, తన కొడుకును ఒక ఇంటివాణ్ణి జేసానన్న తృప్తితో ఆవిడ మరణించడం జరిగాయి. ఉన్న ఆస్తిలో అప్పులు పోనూ ఇల్లు ఒక్కటి మిగిలింది. అన్ని కటింగులూ పోనూ వచ్చే రెండువందల తొంబై రూపాయలతోనూ, తనూ, భార్య రాధ, బ్రతికి మిగల్చాలి. "ఏం కావాలి సార్" సర్వర్ అడిగేసరికి ఉలికి పడి మామూలు లోకం లోకొచ్చి, "ఏమున్నాయ్" అనడిగాడు రామారావు. ఇడ్లీ, రవ్వ, మసాలా, పెసరట్టు... అంటూ పాడుతున్నాడు. సర్వర్. రామారావు అడ్డుగా రెండిడ్లీ తీసుకురా అనటంతో పాడడం ఆపాడు సర్వర్. రెండిండ్లీ ముందుపెట్టి ఇంకేం కావాలిసార్! అని అడిగాడు సర్వర్. ఇంకేం వద్దుగాని, బిల్ యిలా పారేయ్ అని ఇండ్లీతినేసి సర్వరిచ్చిన బిల్లు, చెల్లించి బయట పడ్డాడు రామారావు. బయటపడ్డ రామారావు కళ్ళు ఎదురుగా వున్న పూవుల దుకానంపై పడ్డాయి. షష్టుతారీఖు నయినా పెళ్లానికీ పూవులు పెట్టొద్దా అనుకొని, అర్ధరూపాయి సంపెంగ పూవులుకొని ఇంటికి వస్తున్న రామారావుకు భార్య రాధ స్వాగత మిచ్చింది సంతోషంతో. సంపెంగ పూవులు రాధ తలలో పెట్టి దగ్గరకు లాక్కొని తన కౌగిలిలో బంధించాడు రామారావు.

అంతే! షాక్ తిన్నవాడిలా బైటకు పరుగెత్తడం ప్రారంభించాడు రామారావు.

ఏమండీ...ఏమండీ...ఏమండోయ్...అని భార్య రాధ పిలచినా పలుకకుండా పరెగెత్తాడు. అసలు విషయం ఏమిటంటె హోటల్ బయట పెట్టిన సైకిలు మరచిపోయి ఇంటి కొచ్చేసాడు రామారావు. భార్యను దగ్గరకులాగి కౌగిలించుకున్నపుడు తనజేబులో వున్న సైకిల్‌లాక్ గుచ్చుకోవడం వలన సైకిల్ జ్ఞాపకం వచ్చి పరెగెత్తడం ప్రారంభించాడు. ఇలా పరుగెడుతూ తన సైకిలు పోకుండావుంటె ఓ కొబ్బరికాయ కొడ్తానని కూడా దేవుడికి మొక్కుకున్నాడు రామరావు. ఇంత కంగారు పడ్డ రామారావుకి తన సైకిలు కనబడడంతో పరమసంతోషంతో వెళ్ళబుచ్చి, లాక్‌తీసి, సైకిలు తీసుకొని, కొబ్బరి కాయకొని, దేవాలయం బయట సైకిలుపెట్టి, లోపలకు వెళ్ళి దేవుడికి నమస్కరించి, తన సైకిలు దొరికినందుకుగాను కొబ్బరికాయ కొట్టి బయట పడ్డాడు రామారావు.

తీరా బయట సైకిల్ కనిపించటం లేదు. రామారావు కంగారుతో చుట్టు ప్రక్కల అంతా వెదికాడు. కానీ ఫలితంలేదు. ఓరి దేవుడా, నీకేం అపకారం చేసాన్రా! నీగుడికి రాక పోయినా బాగుండేదిరా! ఆర్నెల్లనుండీ దాచిన డబ్బుతో కొన్న సైకిల్‌ని మాయం చేసావ్‌రా! అంటూ పిచ్చిగా పేలుతూ అక్కడే కుప్పలా కూల బడ్డాడు రామారావు.

అసలు విషయం తెలియని రాధ అక్కడే నిలబడి పోయింది.